

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



మంగళవారం, 05 మార్చి 2024

# వాస్తవాలు చెప్పరు... క్షేత్ర స్థాయిలో భరోసా ఇవ్వరు.. రైతులు ఆందోళనతో కూడిన ఒత్తిడిలో ఉన్నారు

* దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజిలో ప్రమాదం జరిగి రెండు నెలలు గడచినా పట్టదా?
* 300 మంది రైతులు రూ.100 కోట్ల విలువైన పంట నష్టపోయారు
* ముఖ్యమంత్రి కార్యాలయం తక్షణం స్పందించాలి
* దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీలో అగ్నిప్రమాద ఘటనపై గుంటూరు జిల్లా కలెక్టర్ కి శ్రీ నాదెండ్ల మనోహర్ వినతి పత్రం




శతఘ్ని న్యూస్: 'పంట నష్టపోయిన రైతులు ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం వాస్తవాలు చెప్పదు. పాలకుల నుంచి క్షేత్ర స్థాయి యంత్రాంగం వరకూ రైతులకు భరోసా ఇవ్వడంలేద'ని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు. దుగ్గిరాల కోల్డ్ స్టోరేజీ ప్రమాదం జరిగి రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదని స్పష్టం చేశారు. యంత్రాంగం, రాజకీయ నాయకుల తీరు పట్ల రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. రైతుల పోరాటాన్ని పాలకులు పట్టించుకోకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజీలో జరిగిన అగ్నిప్రమాదంలో పసుపు పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం గుంటూరు కలెక్టర్ శ్రీ వేణుగోపాల్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతులు ప్రమాదం, తదనంతర పరిణామాలపై తమకు ఉన్న అనుమానాలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మీడియాతో మాట్లాడుతూ "రైతులు గిట్టుబాటు ధర లేకపోవడంతో నాలుగేళ్లుగా సుమారు 90 వేల క్వింటాళ్ల పసుపు దుగ్గిరాల శీతల గిడ్డంగిలో దాచి ఉంచారు. రెండు నెలల క్రితం జరిగిన అగ్నిప్రమాదంలో రైతులు పంట మొత్తం నష్టపోయారు. ఆ రోజు నుంచి రైతులు తమకు న్యాయం చేయాలని కలెక్టర్, సబ్ కలెక్టర్ ను కలిసి వేడుకుంటూనే ఉన్నారు. బీమా కంపెనీల నుంచి తగిన న్యాయం జరిగే విధంగా చూడాలని పోరాటం చేస్తూనే ఉన్నారు. తెనాలి, మంగళగిరి, వేమూరు, రేపల్లె నియోజకవర్గాలకు చెందిన 300 మంది రైతులు ఈ అగ్నిప్రమాదం కారణంగా నష్టపోయారు. గ్రామాల్లో పర్యటిస్తున్నప్పుడు రైతుల పరిస్థితి చూస్తే మనసు చలించిపోతోంది. రైతులు మానసికంగా ఒత్తిడి తట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఓ నివేదికతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ గారికి రైతులతో కలసి ఇచ్చాము. కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించారు. రేపటిలోగా నివేదిక తెప్పించుకుని రెండు రోజుల్లో ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. కలెక్టర్ గారి నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం నుంచి కూడా తక్షణ స్పందన కోరుతున్నాం. రూ.100 కోట్ల పంట గిడ్డంగిలో ఉంటే రూ. 40 కోట్లకే బీమా చేశారన్న భయాలు ఉన్నాయి. దగ్ధమైన సరుకు ప్రస్తుత మార్కెట్ ధర రూ.100 కోట్లు దాటిపోయింది. ప్రభుత్వం కనీసం సరుకు ఉన్న రోజు వరకు విలువ కట్టి రైతులను ఆదుకోవాలి. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.. ముఖ్యమంత్రి కార్యాలయం తక్షణం స్పందించాలి. రైతులు ఆందోళనలో ఉన్నారు. సోషల్ ఆడిట్ చేశామంటున్నారు. చేస్తే రైతుల వివరాలు బయటపెట్టాలి. కొంత మంది రైతులు అయితే వే బిల్లులు మాత్రమే ఇచ్చారు. అధికార యంత్రాంగం, రాజకీయ నాయకత్వం నుంచి సరిగా స్పందన లేకపోవడం వల్లే కలెక్టర్ గారి కార్యాలయానికి రావాల్సి వచ్చింది. శ్రీ చంద్రబాబు నాయుడు గారు కూడా దుగ్గిరాల అగ్నిప్రమాద ఘటన గురించి ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. తగిన స్పందన రాలేదు" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు శ్రీ గాదె వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు శ్రీ నేరెళ్ల సురేష్, రాష్ట్ర కార్యదర్శి శ్రీ వడ్రాణమ్ మార్కండేయ బాబు, చేనేత వికాస విభాగం ఛైర్మన్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

* జయహో బీసీ సభకు శ్రీ పవన్ కళ్యాణ్

మంగళగిరి నాగార్జున యూనివర్శిటీ ఎదురుగా మంగళవారం జరగనున్న జయహో బీసీ బహిరంగ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, టీడీపీ అధినేత శ్రీ చంద్రబాబు నాయుడు గారు పాల్గొంటారని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు స్పష్టం చేశారు. ఈ సభను విజయవంతం చేయాలని గుంటూరు జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కోరారు. ఇప్పటికే ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చే బీసీ డిక్లరేషన్ కి సంబంధించిన అంశాలపై టీడీపీతోపాటు వివిధ కుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించినట్టు తెలిపారు.

* మేనిఫెస్టోలోకి శ్రీ పవన్ కళ్యాణ్, శ్రీ మనోహర్ సూచనలు: శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్

పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. "బీసీ డిక్లరేషన్, మేనిఫెస్టోలో చేర్చే అంశాలకు సంబంధించి పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ మనోహర్ గారి సూచనలు టీడీపీ నాయకులకు అందచేశాము. 50 సంవత్సరాలు దాటిన చేతి వృత్తుల వారికి ఫించన్, కులాల వారీ కార్పోరేషన్ల ద్వారా క్షేత్ర స్థాయిలో లబ్దిదారులకు న్యాయం చేసే అంశాలపై చర్చించామ"ని తెలిపారు.

## మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ ప్రాంగణంలో హెలిప్యాడ్ సిద్ధం

శతఘ్ని న్యూస్: మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ ప్రాంగణంలో హెలిప్యాడ్ నిర్మించారు. జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రయాణించే హెలికాప్టర్ ఈ రోజు సాయంత్రం తొలిసారి ఇక్కడి హెలిప్యాడ్ లో ల్యాండ్ అయింది. శ్రీ పవన్ కళ్యాణ్ గారికి పార్టీ నేతలు సాదర స్వాగతం పలికారు.



## శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: నెల్లిమర్ల, డెంకాడ మండలం జొన్నాడ పంచాయతీ, గోలగాని పేటకి చెందిన 30 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి శ్రీమతి లోకం మాధవి ఆధ్వర్యంలో జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి నెల్లిమర్ల జనసేన–టిడిపి ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి లోకం మాధవి జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన–టిడిపి ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు అందరూ కష్టపడి పనిచేయాలని అన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

మంగళవారం, 05 మార్చి 2024




# పథకాలు వద్దు – గ్రామాల్లో త్రాగడానికి నీళ్లు ఇవ్వండి!!



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, 69 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో “జనసేన విజయ యాత్ర– ఏపి నీడ్స్ పవన్ కళ్యాణ్” కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీకాళహస్తి మండలం, పాపానపల్లి, ఎల్లంపల్లి గ్రామాల్లో నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీమతి వినుత కోటా ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రజల కోసం పోరాడుతున్న జనసేన పార్టీని, పవన్ కళ్యాణ్ ని ఆదరించాలని, నియోజకవర్గంలో శ్రీమతి వినుత కోటాని ఆశీర్వదించి, గాజు గ్లాసు గుర్తుకి ఓటు వెయ్యాలని ప్రజలను కోరడం జరిగింది. మార్పుకోసం జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరడం జరిగింది. త్రాగు నీరు సమస్య, బస్సు సౌకర్యం లేదు, డ్రైనేజ్ కాలువలు, స్ట్రీట్ లైట్లు సమస్యలు ప్రజలు తెలిపారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని వినుత హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, ఉపాధ్యక్షులు కావలి శివకుమార్, ప్రధాన కార్యదర్శి ముడుసు గణేష్, జనసైనికులు కామప్రసాద్, చందు, సుబ్రమణ్యం, కె. సుబ్రమణ్యం, వెంకట రమణ, ప్రశాంత్, నాయకులు, పేట చంద్ర శేఖర్, జ్యోతి రామ్, పేట చిరంజీవి, లక్ష్మి, శారద, గురవయ్య, సురేష్, హేమంత్ గౌడ్, గురవయ్య, చిన్న మునయ్య, జనసైనికులు దినేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే ఎస్పీ ట్రాన్స్ఫర్ ఆర్డర్ ను రద్దు చేయ్యాలి – జనసేన, టీడిపి

శతఘ్ని న్యూస్: తిరుపతి జిల్లాకు కొత్త ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మల్లికా గర్గ్ మూడు వారాలు కూడా పూర్తి కాకముందే ఆమెను అధికార పార్టీ నేతలు ట్రాన్స్ఫర్ చేయించారు. తిరుపతి జిల్లాగా ఎస్పీ బాధ్యతలు స్వీకరించి నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న ఎస్పీని ఎందుకు ట్రాన్స్ఫర్ చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. విచ్చలవిడిగా దొంగ ఓట్లు నమోదు చేసుకున్నటకు ఎస్పీ అడ్డు వస్తారనే ట్రాన్స్ఫర్ చేయించారన్నారు. మాకు ఆమెపై పూర్తి నమ్మకం ఉందని రేపు రానున్న ఎలక్షన్లలో అధికార పార్టీ నేతల మాట ఎక్కడ వెనదోనని ముందుగా ట్రాన్స్ఫర్ చేపించారని, ఈ ట్రాన్స్ఫర్ ఆర్డర్ను తక్షణమే రద్దు చేయాలని సోమవారం టౌన్ క్లబ్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ–జనసేన నేతలు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారి నిరసనను అడ్డుకొని ఇరు పార్టీల నేతలను బలవంతంగా వెస్ట్ పోలీస్ స్టేషన్ కు తరలించి కొంతసేపటి తర్వాత విడిచిపెట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో టీడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఊకా విజయ్ కుమార్, చిన్న బాబు, బాలసుబ్రమణ్యం, ముని కృష్ణ, రమణ, శాంతమ్మ, చపతి.. జనసేన నగర అధ్యక్షుడు రాజారెడ్డి, కొండా రాజమోహన్, దినేష్ జై, రాజేష్ ఆచారి, కిషోర్, రమేష్ నాయుడు, హేమంత్, పురుషోత్తం, ఆది, నవీన్, లిఖిత్, పవన్, కౌషిక్, బాలు మరియు ఇరు పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మత్స్యకారులకు న్యాయం చేయాలని జనసేన వినతి



శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనల మేరకు జనసేన నాయకుడు ఆకుల శ్రీనివాస్ అఖిలపక్ష నాయకులతో కలిసి జిల్లా కలెక్టరు కార్యాలయములో జరుగుతున్న స్పందన కార్యక్రమంలో స్థానిక మత్స్యకారులకు న్యాయం చేయమని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల శ్రీనివాస్ జిల్లా కలెక్టరుకి వినతిపత్రాన్ని అందచేసి స్థానిక మత్స్యకారులకి జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. తరతరాలుగా ఈ వృత్తిని నమ్ముకుని కుటుంబాలని పోషించుకుంటూ జీవిస్తున్నారని, రకరకాల కారణాలతో వీరికి అన్యాయం జరుగుతోందని అందులో ఒకటి వీరిని సముద్రంలో వేటకి కొన్ని ప్రాంతాలకి వెళ్ళకుండా నిరోధించడం, వీరి వలలను కోసేయడం, చమురు సంస్థలు వీరికి నష్టపరిహారాన్ని అందరికీ ఇవ్వకుండా అరకొరగా కొంతమందికి ఇవ్వడంలాంటివన్నారు. ఇంకా వేట నిషేధంలో కూడా లబ్దిదారుల జాబితాలోంచి రకరకాల కారణాలతో వీరి పొట్టకొడుతున్నారన్నారు. అధికారులు వీరి ఆందోళనపై దృష్టిసారించి తగుచర్యలు తీసుకుని న్యాయం చేయాలని జనసేనపార్టీ డిమాండ్ చేస్తొందనీ, వీరికి న్యాయం జరిగేదాకా ముత్తా శశిధర్ నాయకత్వంలో పోరాటం చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పవనన్న ఆశయాలకు అనుగుణంగా ప్రజా సేవ చేస్తా: డా.కందుల



శతఘ్ని న్యూస్: విశాఖ దక్షిణం, జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా విశాఖ దక్షిణ నియోజకవర్గంలో శక్తి వంచన లేకుండా పని చేస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు డాక్టర్ కందుల నాగరాజు పేర్కొన్నారు. సోమవారం ఆయన విశాఖ దక్షిణ నియోజక వర్గంలోని 29, 31, 36వ వార్డుల్లోని చిరు వ్యాపారులకు, తోపుడు బండ్ల వ్యాపారులకు, ఫుట్ పాత్ వ్యాపారులకు రానున్న వేసవికాలం కోసం గొడుగులను పంపిణీ చేశారు. ఇలానే మొత్తం దక్షిణ నియోజకవర్గమంతా గొడుగులు పంచి పెడతామన్నారు. ఆయన మాట్లాడుతూ ఉదాత్తమైన ఆశయాలతో రాజకీయాల్లో నూతన ఒరవడి సృష్టించడం కోసం రాజకీయ పార్టీ పెట్టి రాజకీయ అరంగేట్రం చేసిన పవనన్నకు రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఏక పక్షంగా అండగా నిలబడితే రాష్ట్ర రాజకీయాల్లో సమూల మార్పులు సంభవించి రాష్ట్ర రూపురేఖలే మరిపోతాయన్నారు. ఆరోజుకోసం మనమంతా వేయి కళ్లతో ఎదురు చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ జనసేన యువ నాయకులు కందుల బదరీ నాథ్, కందుల కేదార్ నాథ్, 29వ వార్డు జనసేన అధ్యక్షుడు అంగటి శ్రావణ్, 31వ వార్డు జనసేన అధ్యక్షురాలు రూప, 36వ వార్డు జనసేన అధ్యక్షుడు పడమటి శ్రీను, నాయకులు గాజుల శ్రీను, వెంకటేష్, నవీన్, రాజు, వీరయ్య, జనసేన వీరమహిళలు కుమారి, దుర్గ, హేమ, లలిత, దేవి, మణి తదితరులు హాజరై గొడుగులు పంచి పెట్టారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 05 మార్చి 2024




## భూ వివాదంలో గాయపడిన వృద్ధ దంపతులకు అండగా నిలచిన గంగారపు



శతఘ్ని న్యూస్: మదనపల్లి పట్టణంలో నీరుగట్టువారిపల్లె, అయోధ్యనగర్ లో భూ వివాదం విషయంలో దంపతులు వెంకట రమణారెడ్డి, లక్ష్మమ్మలపై కుమారుడు శ్రీనివాసులురెడ్డి ఆమానుషంగా దాడిచేయడం వలన గాయపడిన వృద్ధ దంపతులను జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి పరామర్శించారు. అనంతరం వైద్య ఖర్చుల కోసం 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, తాళ్లగిరి, రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, లవన్న, రాజారెడ్డి, పట్టణం ఉపాధ్యక్షులు పురం నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి జనసేన పార్టీలో భారీ చేరికలు

శతఘ్ని న్యూస్: మదనపల్లి నియోజకవర్గం: కమ్మవీధిలో జనసేన పార్టీ కార్యాలయంలో రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి అధ్యక్షతన జనరల్ సెక్రటరీ జనార్దన్ ఆధ్వర్యంలో మాచిరెడ్డిగారిపల్లె, అగ్గిపుల్లల ఫ్యాక్టరీ, ఇందిరా నగర్ నుండి అంజాద్, షంశీర్, సలీం, హరి, వెంకటేష్, నరసింహులు, భరత్, ఆది, మాలిక్, శివ, భాను, రవి, నవీన్ తదితరులకు గంగారపు రామదాస్ చౌదరి 60 మందికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, రాష్ట్ర చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర, జిల్లా జాయింట్ సెక్రటరీ లు సనా ఉల్లా, గజ్జల రెడ్డెప్ప, రూరల్ అధ్యక్షులు గ్రానైట్ బాబు, రూరల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర, లవన్న, పట్టణం ఉపాధ్యక్షులు పురం నగేష్, రూరల్ ప్రధాన కార్యదర్శి జంగాల గౌతమ్, సెక్రటరీ నాగవేణి, ప్రధాన కార్యదర్శి జవిలి మోహన్ కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## మార్కాపురం జనసేన ఆధ్వర్యంలో "ఇంటింటికి జనసేన"

శతఘ్ని న్యూస్: కాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గం నందు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు "ఇంటింటికి జనసేన" కార్యక్రమంలో మార్కాపురం పట్టణం నందు పూల సుబ్బయ్య కాలనీ, శివాజి నగర్, అయోధ్య రామాలయం వీధి మరియు తర్లుపాడు గ్రామం నందు పర్యటించి జనసేన మరియు టీడీపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించాలని, అలాగే రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ కార్యచరణ గురించి ప్రజలకు వివరించిన మార్కాపురం నియోజకవర్గ జనసేన నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, పసుపులేటి నరసింహులు, బొందిలి. బాలాజి సింగ్, ఇ వెంకటేశ్వర్లు, నారాయణ, అనిల్ సింగ్, చరణ్ సింగ్, జానకి రామ్, ఆది నారాయణ, చలపతి, సాయి, శివ సింగ్, సంగటి.వెంకటేశ్వర్లు, షఫీ, వన్నెబోయిన బ్రహ్మం, ఆది, పి.రాముడు, జే వెంకటేశ్వర్లు, ఎ అంకయ్య, వీర మహిళలు పూజా లక్ష్మి, బొందిలి బాలబాయి, సురే సువర్ణ, సుబ్బులు, శ్రీలీల, షేక్ నూర్జహాన్ మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.



## బొంతు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: రాజోలు మండలం, చింతలపల్లి గ్రామంలో రాజోలు మండల అధ్యక్షులు సూరిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షతన బొంతు రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బిసి, ఎస్సి నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు. ఈ సందర్భంగా వారికి బొంతు ఆహ్వానించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీలో జాయిన్ అయినందుకు అభినందిస్తూ వచ్చే జనసేన తెలుగుదేశం ప్రభుత్వంలో మీ అందరికీ మంచి జరుగుతుంది. మీ అందరికీ పవన్ కళ్యాణ్, చంద్రబాబు అండగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో శృంగారపు లక్ష్మణరావు, సుబ్బారావు, మలికిపురం ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి రాము, రాజోలు వైస్ ఎంపిపి ఇంటిపల్లి ఆనందరాజు, గ్రామాశాఖ అధ్యక్షులు పంగం తాతాజీ, పిప్పర లక్ష్మణరావు, కాండ్రేగుల వెంకటేశ్వరరావు, మామిడిశెట్టి శ్రీనివాస్, కోళ్ళ వేణు, మధు, ప్రసాద్, విపర్తి సాయిబాబు, గుబ్బల రాజు, సుందర బుల్లబ్బులు, ముస్కుడి నర్సింహా స్వామి, తోట త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.



## వాలంటీర్లతో వైసీపీ పార్టీ చీరల పంపిణి – తాతంశెట్టి నాగేంద్ర




శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా, రైల్వేకోడూరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేల ఫోటోలతో కూడిన సంచులలో సాక్షత్తు వాలంటీర్ల చేతులమీదుగా ఇంటింటికి పంపకాలు చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం అని డంకాలు పలుకుతూ ఇలా వాలంటీర్ల ద్వారా చీరల పంపిణి చేయడం వైసీపీ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు ఎంపీ గారు కాని, ఎమ్మెల్యే గారు కాని తాము చేసిన అభివృద్ధి పనులు చేయబోయే పనులు చెప్పి ఓట్లడిగే పరిస్థితులు లేక చీరలు, పంచలు పంచి ఓట్లడగడం సిగ్గు మాలిన చర్య అన్నారు. ఇన్ని సంవత్సరాలు పదవిలో ఉండి కూడా ఏమి చేయకపోగా తీరా ఎన్నికలొచ్చేసరికి శిలాఫలకాలు, ఓపెనింగులు, కోట్ల నిధులు అని అపద్దాలాడుతూ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకునే డ్రామాలు ఆడుచున్నారని ఏద్దేవా చేశారు. వాలంటీర్ల చేత చీరలు పంపిణి విషయాన్ని రాష్ట్ర, కేంద్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసామన్నారు. ఆడవాళ్ళ మాన ప్రాణాలు కాల రాసిన ఈ ప్రభుత్వం ఒక చీర పంచి మభ్యపెట్టాలనుకోవడం హేయమైన చర్య ప్రజలు అన్ని గమనించి తగిన బుద్ది చెప్పాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ 1 కొకన్వీనర్ పగడాల వెంకటేష్, సర్పంచ్ కారుమంచి సంయుక్త, పగడాల చంద్రశేఖర్, దాసరి వీరేంద్ర వరికూటి నాగరాజతదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆశయ సాధన సభ విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు




శతఘ్ని న్యూస్: సోమవారం: ముత్తుకూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముత్తుకూరు మండలాధ్యక్షుడు మనుబోలు గణపతి మాట్లాడుతూ.. ఆదివారం సర్వేపల్లి నియోజకవర్గం, ముత్తుకూరు సెంటర్ లో నిర్వహించిన జనసేన ఆశయ సాధన సభ విజయవంతంగా జరిగింది. ఈ సభ నిర్వహణకు ఎంతో భరోసాగా నిలిచి, కార్యక్రమ విజయానికి ఎంతో తోడ్పాటు అందించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీ బోనుబోయిన ప్రసాద్ యాదవ్ గారికి హృదయ పూర్వక ధన్యవాదాలు. వారి కృషితోనే ఈ కార్యక్రమం విజయవంతం అయ్యింది. కార్యక్రమ అతిధులు నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్, నెల్లూరు సిటీ ఇంచార్జ్ దుగ్గిశెట్టి సుజాయ్, పార్టీ ఐటీ కోఆర్డినేటర్ పసుపులేటి ప్రసాద్, మరియు సర్వేపల్లి నియోజకవర్గ 5 మండలాల అధ్యక్షులకు, జనసేన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఈ బహిరంగ సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి జనసేన ముత్తుకూరు మండల కమిటీ ధన్యవాదాలు తెలుపుతుంది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పల్లపు వీరబాబు, మండల ప్రధాన కార్యదర్సులు చినకంగారి కసుమూరు, తాండ్ర శ్రీనివాసులు, మండల మండల సంయుక్త కార్యదర్సులు పురిణి అంజి, కాళహస్తి గిరిధర్ పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 05 మార్చి 2024


## "బత్తుల" ఆధ్వర్యంలో భారీగా జనసేన పార్టీలో చేరిక



**రఘునాధపురం గ్రామంలో వైఎస్ఆర్సిపికి బిగ్ షాక్**

**బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో నిత్యం వైసిపి నుండి ఉధృతంగా జనసేన పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు**

**రాజానగరం మండలంలో తుడిచిపెట్టుకుపోతున్న వైసిపి**

**మారాల్సిన సమయం ఆసన్నమైంది, భారీ చేరికలతో జనప్రవాహం లా పోటెత్తిన "బత్తుల" ప్రజాబలం**

**రాజానగరం నియోజకవర్గంలో వైసిపి కుంభస్థలాన్ని పూర్తిస్థాయిలో బద్దలు కొట్టిన "బత్తుల"**

**"జన సునామీ"లా వైసిపి నుండి జనసేన పార్టీలోకి భారీ నుండి అతి భారీ చేరికలు**

**వైసీపీకి నిత్యం దెబ్బ మీద దెబ్బ కొడుతూ.. కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న జనసేన ఫైర్ బ్రాండ్, ప్రజా నాయకుడు "బత్తుల బలరామకృష్ణ"**

**వైస్సార్సీపీ చూపించిన కన్ని బూటకపు చేరికలకు, దిమ్మ తిరిగేలా.. బొమ్మ కనబడేలా.. అదుర్స్ అనేలా కౌంటర్ ఇచ్చి.. జనసైనికులను కాలర్ ఎగరేసేలా చేసిన బత్తుల**

**రాజానగరం నియోజకవర్గం ఇప్పుడు వందకి 100 శాతం పూర్తిగా జనసేన మయం**

**సమిష్టిగా గెలుపే లక్ష్యంగా ముందుకు కదులుతున్న జనసేన టిడిపి శ్రేణులు**

**"బత్తుల బలరామకృష్ణ" సృష్టిస్తున్న జన ప్రభంజనానికి చిన్నాభిన్నమైన 'జక్కంపూడి' క్యాడర్**

**రాజానగరం నియోజకవర్గంలో చాప కింద నీరులా గ్రామ గ్రామాన శరవేగంగా విస్తరిస్తున్న జనసేన పార్టీ హవా_ _ _.. నిశ్శబ్ద విప్లవానికి నాంది. ఆకాశమే హద్దుగా చెలరేగుతున్న జనసేన, టిడిపి "సైనికులు"**

**జనసేన పార్టీ క్యాడర్ లో నూతనోత్సాహం.. గ్రాఫ్ పెరగడంతో పూర్తిగా పట్టు బిగించిన జనసేన.. పూర్తిగా డీలపడ్డ వైస్సార్సీపీ**

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం, రఘునాధపురం గ్రామంలో అవినీతి, అరాచక పాలన చేస్తూ, నియోజకవర్గం లో పెద్ద ఎత్తున సహజ వనరులను దోచుకు తింటూ, 2019 వైసిపి పార్టీ గెలుపు కోసం కష్టపడిన సీనియర్ నేతల, కార్యకర్తల సేవలను విస్మరించి, అడ్డగోలుగా వ్యవహరిస్తూ.. అసమర్థ పాలన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే జక్కంపూడి రాజా వ్యవహార శైలికు విసుకు చెంది. జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు, సిద్ధాంతాలు ఆయన రాజకీయ ప్రయాణం, భావితరాల భవిష్యత్తు కోసం ఆయన పడుతున్న తపన.. అదే సమయంలో రాజానగరం నియోజకవర్గంలో బత్తుల బలరామకృష్ణ గారు, శ్రీమతి వెంకటలక్ష్మి దంపతులు అనునిత్యం చేస్తున్న పార్టీ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు.. నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటున్న తీరు, చేస్తున్న దానధర్మాలు, ప్రజలకు కష్టాలు వచ్చినప్పుడు ఆయన నిలబడుతున్న తీరు, ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఆయన సమర్థమైన నాయకత్వానికి ఆకర్షితులై బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో రఘునాధపురం గ్రామం వైసీపీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు 25 మంది జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు. వీరందరికీ బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పలివెల వీరవెంకట్రావు, మందాల కృష్ణ, నారాయణపురం శ్రీను, బాజీమెని బుజ్జి, మట్టా శివ, తుమ్మల సూరిబాబు, పలివెల కాళీ, రేలంగి శివచంటి, మందాల వీరబాబు, గొన్నూరి సత్తిబాబు, యర్ర వీర్రాజు, బోలెపల్లి రామకృష్ణ, గొన్నూరి నాగు, మరుకుర్తి వెంకటేష్, రేలంగి సూరిబాబు, రేలంగి శ్రీను, గొన్నూరి వీరబాబు, మట్ట బాలరాజు, తణుకు వెంకటరావు, చల్లా వెంకటేష్, గోనబోయిన మంగాపతి, మార్గాని సత్తిబాబు, ఇతరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ముఖ్యనేతలు సమావేశం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం: జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్ ఆధ్వర్యంలో టిడిపి ముఖ్య నేతల ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గం జనసేన-టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తనయుడు యశ్వంత్ చౌదరి మరియు సురేంద్ర బాబు గారి అల్లుడు ధర్మతేజ ఇద్దరితో జనసేన పార్టీ ముఖ్యనేతలు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో ఉమ్మడి ప్రచారం, భవిష్యత్తు కార్యాచరణ, లోకల్ మేనిఫెస్టో అంశాలు గురించి విస్తృతంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణ, నియోజకవర్గం స్పోక్ పర్సన్&మైనారిటీ హెడ్ సయ్యద్, నియోజకవర్గ వీరమహిళలు షేక్ తార, మమత, కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు ఆంజనేయులు, కుందుర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ, శెట్టూరు మండల అధ్యక్షులు కాంత్ రాజ్, కళ్యాణదుర్గం నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాయుడు, కళ్యాణదుర్గం మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, శెట్టూరు మండల ఉపాధ్యక్షులు రామలింగ, కంబదూరు మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కుందుర్పి మండల కార్యదర్శి ఓబులరాజు, కళ్యాణదుర్గం మండల కమిటీ సభ్యులు అనిల్, కార్తీక్, కళ్యాణదుర్గం నాయకులు సుధాకర్, చిత్తప్ప పాల్గొన్నారు.

## జనసైనికులకు కష్టంలో తోడుగా ఉంటాం



శతఘ్ని న్యూస్: గజపతినగరం నియోజకవర్గం: జామి మండలం, లొట్లపల్లి గ్రామానికి చెందిన జన్నేల శేఖర్ అనే జనసేన క్రియాశీలక సభ్యుడు నిన్న ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి పడిపోవడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గజపతినగరం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ మర్రాపు సురేష్, జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన ఆయన్ని కలిసి పరామర్శించడం జరిగింది. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం 10,000 వేల రూపాయలు ఆయనకు సహాయంగా ఇవ్వడంతో పాటు, గతంలో జామి మండల కో కన్వీనర్ జన్నెల బాలకృష్ణ ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యత్వం చేయడం ద్వారా పార్టీ పరంగా ప్రమాద బీమా రావలసిన 50000 రూపాయలకు అవకాశం ఉంటే వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జామి మండల కన్వీనర్ పోతల రాంబాబు, కోకన్వీనర్ బాలకృష్ణ, గోవింద్, రామ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంజనేయులు, రాయుడు పుట్టినరోజు వేడుకలు



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నియోజకవర్గం: జనసేన పార్టీ బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు "అంజనేయులు" మరియు బ్రహ్మసముద్రం మండల ఉపాధ్యక్షులు & కళ్యాణదుర్గం నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ "రాయుడు" ఇద్దరి పుట్టినరోజు ఒకే రోజు కావడం విశేషం. వీరి పుట్టినరోజు కార్యక్రమం కళ్యాణదుర్గంలోని మన జనసేన-టిడిపి పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ పర్సన్ బాల్యం రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వంశీకృష్ణ, నియోజకవర్గం స్పోక్ పర్సన్& మైనారిటీ హెడ్ సయ్యద్ మహబూబ్ పాషా, నియోజకవర్గ వీరమహిళలు షేక్ తార, మమత, కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, కుందుర్పి మండల అధ్యక్షులు జయకృష్ణ, శెట్టూరు మండల అధ్యక్షులు కాంత్ రాజ్, కళ్యాణదుర్గం మండల ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, శెట్టూరు మండల ఉపాధ్యక్షులు రామలింగ, కంబదూరు మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కుందుర్పి మండల కార్యదర్శులు ఓబులరాజు, కళ్యాణదుర్గం మండల కమిటీ సభ్యులు అనిల్ పాల్యం, కార్తీక్, కళ్యాణదుర్గం నాయకులు సుధాకర్, చిత్తప్ప పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేన పవన్ కళ్యాణ్ ఆశయాల సాధనకు సహకరిస్తుంది




శతఘ్ని న్యూస్: డి రావులపాలెం: కాపు సంక్షేమ సేన కోనసీమ జిల్లా అధ్యక్షులు తిక్క శేషు బాబు గారి ఆధ్వర్యంలో డి రావులపాలెం గ్రామంలో కాపు సంక్షేమ సేన కార్యాలయములో సోమవారం జరిగిన సమావేశంలో కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ చేగొండి వెంకట హరి రామజోగయ్య గారి కాపు సంక్షేమ సేన మనుగడ ఉన్నంతకాలం జనసేన వెంటే కాపు సంక్షేమ సేన ఉంటుందని జనసేన ఆశయాలు కోసం పూర్తిస్థాయిలో కాపు సంక్షేమ సేన పనిచేస్తుందని చేగొండి హరి రామజోగయ్య గారి ఆశయాలు మేరకు జనసేన కోసమే కాపు సంక్షేమ సేన పుట్టినందున మరింత బలమైన శక్తిగా పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు సాధనకు మనస్ఫూర్తిగా సహకరిస్తుందని ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని కాపు సంక్షేమ సేన సోదర సోదరీమణులకు సభ్యులకు తెలియజేసారు. రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు బసవ సూర్య ప్రకాశం (చినబాబు) కోనసీమ జిల్లా అధ్యక్షులు తిక్క శేషు బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి బాబులు, నూకల సూర్య ప్రకాష్, జనసేన నాయకులు డి రావులపాలెం, సర్పంచ్ ఉండ్రు భగవాన్ దాస్, కాపు సంక్షేమ సేన జిల్లా ఉపాధ్యక్షులు నల్లా రెడ్డి నాయుడు, కాపు సంక్షేమ సేన సభ్యులు అడబాల నాగేశ్వరరావు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 05 మార్చి 2024


# పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ పిల్లా శ్రీధర్




శతఘ్ని న్యూస్: పిఠాపురం, దత్తాత్రేయుడు ప్రథమవతారమైన పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆశీస్సులు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై ఉండాలని కోరుకుంటూ అదేవిధంగా పొత్తులో భాగంగా పోటీ చేస్తున్న 24 ఎమ్మెల్యే సీట్లు 3 ఎంపీ సీట్లలో జనసేన పార్టీ అభ్యర్థులు అత్యంత మెజార్టీతో ఎన్నికలలో గెలుపొందాలని కోరుకుంటూ పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ సూచనల మేరకు పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు శ్రీ విష్ణు హాస్పిటల్స్ అధినేత డాక్టర్ పిల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో పిఠాపురం శ్రీపాద శ్రీ వల్లభ మహాసంస్థానంలో జరిగిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు డాక్టర్ పిల్లా దీపిక శ్రీధర్ దంపతులచే కుటుంబ సభ్యులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా స్వామివారికి 1008 కొబ్బరికాయలు కొట్టి స్వామివారికి సమర్పించడం జరిగింది. అనంతరం డాక్టర్ పిల్లా శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయాలని మునుపెన్నడు ఏ నాయకుడు సాధించని విధంగా అత్యధిక మెజారిటీతో లక్ష ఓట్ల పైన గెలిపించి తీరుతామని ఎక్కడెక్కడ అయితే 24 ఎమ్మెల్యేలు 3 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తున్నారో వారు అందరు అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని శ్రీపాద శ్రీ వల్లభ స్వామి వారికి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మత్స్యకార నాయకులు కంబాల దాసు, కొలికొండ శశి యాదవ్, ఎక్స్ సర్పంచ్ గరగా సత్యనందరావు, మత్స్యకార నాయకులు పల్లెటి బాపన్న దొర, ఇంటి వీరబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జవ్వాది జోగేశ్వరరావు, ఉప సర్పంచ్ రంగనాథం సూకరాజు, దుద్దు రాంబాబు, గేదెల వెంకటరావు, మాదేపల్లి శ్రీనివాస్, దానం లాజర్ బాబు, కంద చంద్రబాబు, బిజెపి నాయకులు పిల్లా ముత్యాలరావు సనాపతి రాఘవ, దాసరి కిరణ్, కేతినీడి గౌరీ నాగ లక్ష్మి, మొయిళ్ళ నాగబాబు సైతన శ్రీను బాబు, పి.ఎస్.ఎన్ మూర్తి, టైల్స్ బాబి, ముప్పానా రత్నం, వినకొండ అమ్మాజీ, జిల్లా కార్యదర్శి మొగిలి అప్పారావు, గంజి గోవిందరావు, కారణం వీరభాస్కర్, తిరగతి పండు, చోడిశెట్టి బుర్రయ్యాకపు, పూట బాబ్జి, పిల్లా వీరబాబు, బిజెపి నాయకులు తోట ఏడుకొండలు, మోటూరి మహేష్, పూట అనిల్ కుమార్, పేర్నిడి చక్రి, నాయుడు గోపీచంద్, బాదం చంటి గారుబండి వాసుబాబు, మచ్చా రాజుబాబు, పినక వెంకటరావు, కుంపట్ల సత్యనారాయణ, భావిరిశెట్టి రాంబాబు, వాకపల్లి సూర్య ప్రకాష్, పల్లేటి జాన్సన్, సోదే రవికిరణ్ మరియు జనసైనికులు పాల్గొనడం జరిగింది.

## బీసీల నయవంచకుడు జగన్ రెడ్డి: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, బీసీలను ఇంతగా మోసం చేసిన ముఖ్యమంత్రి రాష్ట్ర చరిత్రలో మరొకరు లేరని, బీసీల నయవంచకుడు జగన్ రెడ్డి అంటూ జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జరగనున్న బీసీ డిక్లరేషన్ బహిరంగ సభకు తరలిరావాలని టీడీపీ బీసీ సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి పేరయ్య ఆధ్వర్యంలో జనసేన-టీడీపీ నాయకులతో శ్రీనివాసరావుతోటలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం, సంక్షేమానికై గత ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలన్నింటినీ రద్దు చేసిన బీసీల ద్రోహి జగన్ అంటూ మండిపడ్డారు. బీసీ కులాల్లో కొన్నిటికి ఎంతో ఆర్భాటంగా కార్పోరేషన్ లు ఏర్పాటు చేసి రూపాయి కూడా నిధిని కేటాయించలేదని దుయ్యబట్టారు. చివరికి పార్టీ పదవుల్లోనూ బీసీలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. మాట్లాడితే నా బీసీలు అంటూ తియ్యగా మాట్లాడుతూనే బీసీల జీవితాలను ఛిన్నాభిన్నం చేశారన్నారు. ఆ మాటలన్నీ గుండె లోతుల్లోంచి వచ్చినవి కావని , పెదాల మీద నుంచి వస్తున్నవే అంటూ ధ్వజమెత్తారు. జగన్ రెడ్డి కపట ప్రేమను, చేసిన అన్యాయాన్ని ప్రతి బీసీ సోదరుడూ గమనిస్తూనే ఉన్నారని ఆళ్ళ హరి అన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీల ఆగ్రహాన్ని వైసీపీ చవిచూడపోతుందని టీడీపీ బీసీ నేత పేరయ్య అన్నారు. మంగళవారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు పాల్గొనే బీసీల డిక్లరేషన్ సభకు పెద్దఎత్తున బీసీలు తరలిరావాలని ఆయన కోరారు. సమావేశంలో రెల్లి యువత నాయకులు సోమి ఉదయ్ కుమార్, 22 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు షేక్ నాగూర్, షేక్ గౌస్, ఆదాం, కోలా మల్లి, నైజామ్ బాబు, జిలాని, కరీమ్, పూసల శ్రీను, మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

## మెతుకు రమేష్ పార్థివదేహానికి నివాళులర్పించిన అలహరి సుధాకర్



శతఘ్ని న్యూస్: కావలి నియోజకవర్గం: మహిళా నాయకురాలు మెతుకు రాజేశ్వరి భర్త సోమవారం అకాల మరణం చెందటంతో బోగోలు బిట్రగుంట లోని వారి నివాసంలో మెతుకు రమేష్ పార్థివదేహానికి కావలి నియోజకవర్గ ఇంచార్జ్ అలహరి సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భగవంతుండు వారి కుటుంబానికి అండగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సురేష్, కృష్ణయ్య, కొండయ్య వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సొంత చెల్లికి న్యాయం చేయలేనోడు ప్రజలకి ఏవిధంగా న్యాయం చేస్తాడు




శతఘ్ని న్యూస్: గుంతకల్లు నియోజకవర్గం: సొంత చెల్లికి న్యాయం చేయలేని వాడు ప్రజలకి ఏవిధంగా న్యాయం చేస్తాడని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు బండి శేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గం గుత్తిలో వైయస్సార్ ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమంలో గుంతకల్ శాసనసభ్యులు వై వెంకటరమణ రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారు. స్టేజ్ ఎక్కి మైకు పట్టుకుంటే ఇలా ఇలా ఊగుతాడు ముఖానికి రంగు పూసుకుని డబ్బులు ఇస్తే డాన్స్ వేసేవాడు అని హేళన చేసి మాట్లాడుతున్నారు. అదే రంగు పూసుకొని ఈరోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమందికి ఉపాధి కల్పిస్తున్నారు. అదే వచ్చిన డబ్బుతో ఈ రాష్ట్రంలో కౌలు రైతుకు వేసిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య చేసుకుంటే ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు సమస్యలు ఉంటే అక్కడ మా అధ్యక్షులు గారు ఉండి ఆ సమస్యకి పరిష్కారం దిశగా ముందుకు వెళ్తున్నారు. ఈరోజు సొంతం చెల్లెలుకు న్యాయం చేయలేనోడు ఇంకా ఈ రాష్ట్ర ప్రజలకు ఏం న్యాయం చేస్తాడు. ఈరోజు మీరు అధికారంలోకి వచ్చి ఐదేళ్లు కావస్తుంది మద్యపానం దశలవారీగా అంటూ దిక్కు దిక్కునా మద్యం షాపులు కనపడుతున్నాయి తిక్క తిక్క బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్నారు. ఇక ఒక తాపీ మేస్త్రి నుండి కార్పెంటర్ వరకు ఒక ఇసుక సమస్య నుండి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడేశారు, ఇంకా చెప్పుకుంటూ పోతే మీరు అధికారంలోకి వచ్చాక రాజధాని లేని రాష్ట్రం చేశారు ప్రత్యేక హోదా కేంద్రం మెడలు వంచి తెస్తా అన్నారు పోలవరం ప్రాజెక్టు. ఎంతోమంది యువతకు జనవరి జనవరి కి జాబ్ క్యాలెండర్ అని యువతను మోసం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే మీరు ఈ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు మీరు సిద్ధం సిద్ధం అని ఫ్లెక్సీలు పెట్టే ఖర్చు గవర్నమెంట్ హాస్పిటల్ లోనా ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్స్ మెరుగైన వైద్యం సంబంధించి ఇంక్రిమెంట్స్ పెట్టండి. ప్రజాధనాన్ని నీళ్ల పాలు చేస్తున్నారు. ఇంకొక్కసారి జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని అనే ముందర ఆలోచించి మాట్లాడండి.

## జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్




శతఘ్ని న్యూస్: రాజోలు, బి.సావరం ఉపసర్పంచ్ జనసేన నాయకులు రావూరి నాగబాబు కుమార్తె పెళ్ళిరోజు సందర్భంగా వారు ట్రాక్టర్ డీజిల్ మరియు డ్రైవర్ జీతం ధనసహాయంతో సోమవారం త్రాగునీరు లేక ఇబ్బందిపడుతున్న గోంది పద్మరాజుగారికాలని ప్రాంత ప్రజలకు జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ ద్వారా ఉచిత త్రాగునీటి సరఫరా చేయటం జరిగిందని జనసేనపార్టీ ఉచిత వాటర్ ట్యాంకర్ వ్యవస్థాపకులు మరియు రాజోలు జనసేన నాయకులు నామన నాగభూషణం తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

మంగళవారం, 05 మార్చి 2024


## గూడూరు చేరిన కోట్టేవారి వారాహిలు




శతఘ్ని న్యూస్: గూడూరు, జనసేన కొట్టే ప్రచార రథాలు తిరుపతి జిల్లా గూడూరు పట్టణ పరిధిలోని దివిపాలెం వద్ద గూడూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ కొట్టే వారి కార్ల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడూరు ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీల కలయికను రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నారని తెలిపారు. కొట్టేవారు తలపెట్టిన ఈ ప్రచార ర్యాలీ విజయవంతం కావాలని కోరుకుంటున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ ఇబ్బందుల్లో ఉన్న సమయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మా జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీలు కలిసి ఎన్నికల్లో పనిచేస్తాయని ప్రకటించి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని ఆయనకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వా హక కమిటీ రాష్ట్ర కార్యదర్శి కొట్టే వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్ర శేఖర్ రావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొట్టే వారి కుటుంబాలను ఐక్యం చేసి జనసేన పార్టీ మరియు తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కొట్టే ఉదయ భాస్కర్ ఎన్నారై సహకారంతో కొట్టే ఇంటి పేరు కలిగిన పలువు జనసేన పార్టీ నాయకులు కొణిదల వారి విజయం కొట్టే వారి లక్ష్యం అనే నినాదంతో 25 కార్లతో ప్రచారం కార్యక్రమం గూడూరు పట్టణం, చిల్లకూరు, కోట, వాకాడు, కోట మండలాల్లో నిర్వహించడంజరిగిందనితెలిపారు. ఈ కార్యక్రమంలో కొణిదెల వారి విజయం-కొట్టే వారి లక్ష్యం". కొట్టే ఉదయభాస్కర్(ఎన్నారై) సహకారంతో జనసేన ప్రచార కార్యక్రమం నిర్వహకులు కొట్టే వెంకట్రావు (మచిలీపట్నం) కొట్టే సాయి(కాళహస్తి), కొట్టే అశ్వథ్ కుమార్(కదిరి), చిల్లా మహేష్ (కదిరి), మోహన్, ఇంద్రవర్ధన్, శివ, బాలు, సుధీర్, కార్తిక్, మహేష్, వంశీ, క్రాంతి, సాయి, శివ తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## జనంలోకి జనసేన కార్యక్రమం విజయవంతం చేయాలి




శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం నరసాపురం మండలం తూర్పుతాళ్ళు గ్రామం నుండి జనంలోకి జనసేన కార్యక్రమం ప్రారంభం అని నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ జనసేన మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకర్ అన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి జనసేన తోట ఓబులేసు సాయం



శతఘ్ని న్యూస్: అనంతపురం నగరం రుద్రంపేట పంచాయతీయందు వికలాంగుల కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణంలో భాగంగా జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు గారిని ఆలయ పెద్దలు సంప్రదించి ఆలయ నిర్మాణం కొరకు తమ వంతు బాధ్యతగా సహకరించాలని కోరడం జరిగింది. అందుకుగాను ఆలయ నిర్మాణానికి అవసరమైనటువంటి 35000/- రూపాయల విలువ గల ఎలక్ట్రికల్ వస్తువులను ఓబులేష్ తమ వంతు సహాయంగా ఆలయ నిర్మాణం కొరకు అందించడం జరిగింది. ఆలయ అభివృద్ధి కొరకు సాయం చేయదలచిన వారు ఎవరైనా ఉంటే తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని తోట ఓబులేసు కోరారు.



## రాష్ట్రం 30 సంవత్సరాల వెనక్కి వెళ్ళింది: పెండ్యాల శ్రీలత



శతఘ్ని న్యూస్: అనంతపురం, జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని స్థానిక 31వ డివిజన్ లో సోమవారం 44వరోజు మహిళలతో మాటామంతి కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలతో మమేకమై మాట్లాడుతూ జగన్ మాయమాటలు నమ్మి ఓటు వేసినందుకు రాష్ట్రం 30 సంవత్సరాలు అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందని కనుక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అన్నిరంగాలు పురోగమించాలంటే జనసేన టీడీపీ ప్రభుత్వ స్థాపనతోనే సాధ్యమవుతుందని జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రాన్ని నిలిపాడని యువతకు ఉద్యోగాలు కూడా లేవని కనుక ప్రతి ఒక్కరూ జనసేన-టీడీపీ పార్టీలకే ఓటు వేయాలని కోరుతూ ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోలోని ముఖ్యమైన అంశాలయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తల్లికి వందనం పేరుతో మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు 20లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలను వివరిస్తూ ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని వీటితో పాటు స్థానిక డివిజన్ లో మంచినీటి సరఫరా, వీధిదీపాలు, మురుగుకాలువలు రహదారులు సరిగా లేవని అన్నారు ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన అనంతపురం నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి టీడీపీ జిల్లా డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి మారుతి గౌడ్, టీడీపీ డివిజన్ నాయకుడు దాడితోట సూరి, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## శీర్పి గ్రామంలో భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం



శతఘ్ని న్యూస్: నిడదవోలు: బెలుగుప్ప మండలం, శీర్పి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో గ్రామంలోని ఇంటి ఇంటికీ పయ్యావుల కేశవ్ వారసుడు పయ్యావుల విక్రమసింహా ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి అధికారంలోకి రావడానికి ప్రజల ఆశీర్వాదం కావాలని, తెలుగుదేశం, జనసేన అధికారంలోకి వస్తే అభివృధ్ధి కార్యక్రమాల గురించి, సూపర్ సిక్స్ గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ రాక్షస పాలన అంతమొందించి ప్రజల పాలనను తీసుకురావడమే తెలుగుదేశం – జనసేన పార్టీల లక్ష్యం అని విక్రమసింహా ప్రజలకు తెలియజేశారు. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. జనసేన పార్టీ బెలుగుప్ప మండల అధ్యక్షుడు కాశంశెట్టి సుధీర్, జనసేన నాయకులు శేఖర్, రుద్రస్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 05 మార్చి 2024









## సమాజ అభివృద్ధికి మీ ఓటే పెట్టుబడి- జ్యోతుల శ్రీనివాసు

శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజవర్గం: మన భారతదేశంలో ఓటర్లు అంతా జాగ్రత్తతో సక్రమమార్గంలో ఓటు హక్కును సద్వినియోగపర్చు కోవాల్సినటువంటి కర్తవ్యం మనందరిపైన ఉందని సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాసు అన్నారు. సోమవారం సాయిప్రియ సేవాసమితి ద్వారా పిఠాపురం నియోజకవర్గం నందు ఓటరు జాగృతికరపత్రాలు పంపిణీ కార్యక్రమంలో భాగం గొల్లప్రోలు నగరపంచాయతీ గాంధీనగరం గాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛగొల్లప్రోలు సభ్యులచే మధ్యాహ్నం 11-30 గంటలకు ప్రారంభించబడింది. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశమైన మన భారతదేశంలో స్వేచ్ఛాయుత వాతావరణంతో సక్రమమార్గంలో తమ తమ ఓటు హక్కులను సద్వినియోగపరచుకోవాలనే మంచి ఉద్దేశం, ఆదర్శవంతమైన భావాలు కల్గిన ఒక కరపత్రాన్ని ఓటర్లులకు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు గొల్లప్రోలు నగరపంచాయతీలో మొట్టమొదటిగా కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని పిఠాపురం నియోజవర్గం నందు 25వేల కరపత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని జ్యోతుల శ్రీనివాసు అన్నారు. 2024 ఏప్రిల్ నెలలో జరగబోయే పార్లమెంటు, అసెంబ్లీలల సాధారణ ఎన్నికలలో ఓటర్లందరూ జాగృతితో తమ ఓటు హక్కును సక్రమమార్గంలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తూ సాయిప్రియ సేవాసమితి పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఓటర్లులను జాగృతి చేయాలనే మంచిఉద్దేశంతో ఓటరు జాగృతి కరపత్రాలు నియోజకవర్గం నందు 3 మండలాల పరిధిలో 1 మున్సిపాలిటీ, 1 నగర పంచాయతి పరిధిలో 25 వేల కాపీలను పంపిణీ చేయుటకు తగు ప్రణాళిక తయారు చేసుకోవడం జరిగినదని జ్యోతుల శ్రీనివాసు అన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛగొల్లప్రోలు సభ్యులు కొసిరెడ్డి పరమేశ్వరరావు{రాజా} మాట్లాడుతూ సాయిప్రియ సేవాసమితి ఇటువంటి ప్రజాజాగృతి కార్యక్రమాలు చేపట్టి ఓటర్లులను జాగృతపర్చడం చాలా మంచి కార్యక్రమమని సాయిప్రియ సేవాసమితి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొశిరెడ్డి రాజా, కొమ్ము సత్యనారయణ, చొడపునేడి పులపరాజు, కొశిరెడ్డి త్రిమూర్తులు, చేదులూరి సత్యనారయణ, కంకటాల శ్రీనివాస్ రావు, జ్యోతుల శివ, రాపర్తి వీర్రాజు, మర్రి సత్తిబాబు, సఖినాల లచ్చబాబు, సాయిప్రియ సేవాసమితి కార్యదర్శి మేకల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పాలన చూసి ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు: ముత్తా శశిధర్

శతఘ్ని న్యూస్: కాకినాడ సిటిలో జనసేన పార్టీ పిఏసి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు గోదావరి జోనల్ కన్వీనర్ తలాటం సత్య ఆధ్వర్యంలో జగనన్న పాపాలు అనే కార్యక్రమం 35వ డివిజన్ నూకాలమ్మ గుడి వద్ద జరిగింది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాట్లాడుతూ 2019-24 మధ్యకాలం 60 నెలలలో జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రంలో ఎలా జరిగిందో చూసి ప్రజలు భయబ్రాంతులు అవుతున్నారన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలు కోరుకుంటున్న మాట వాస్తవమే అని ఒకటవ తేదీన కాకినాడలో పెన్షన్లు వగైరా సంక్షేమ పథకాల పేరుతో వేలాదిమందికి పంపిణీ జరిగింది సంతోషమే అనీ, కానీ ఈప్రాంతంలో ఉంటున్న మధ్యతరగతి ప్రజలు మాకష్టంతో ప్రభుత్వం వేస్తున్న అధిక పన్నులని చెల్లిస్తూ జీవిస్తున్న మాకు ఏలాంటి సంక్షేమ పథకాలు అందవనీ కానీ ఏరకంగా నష్టపోతున్నామో అని భయపడుతూ ఆందోళన చెందుతున్నారనీ, కరెంటు బిల్లులు, ఆస్తి పన్ను, ఆస్తుల రెజిస్ట్రేషన్ చార్జీలు, ఆర్టీసి బస్ చార్జీలు, చెత్త పన్ను, నిత్యావసర సరుకులు, గ్యాస్ సిలిండరు ధర, పెట్రోల్, డీజిల్ పై అదనపుబాదుడు, వాహనాలపై హరిత పన్ను ఇవన్నీ పన్నులు అదనంగా పెంచి ముక్కుపిండి వసూలు చేస్తూ జగన్మోహన్ రెడ్డిని గెలిపించిన పాపానికి అనుభవిస్తున్నామనుకుంటున్నారన్నారు. జగనన్న చేసిన పాపానికి మధ్యతరగతి ప్రజలు ప్రతి ఒక్కరూ ఇబ్బందిపడుతున్నారన్నారు. తాము ప్రతి ఇంటికీ వెళ్లి తాము చెప్పిన వాటిలో ఏఒక్కటి తగ్గిందన్నా మాట భేషరుతుగా వెనక్కి తీసుకుంటామన్నారు. ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు ఇంతటి కష్టాన్ని అనుభవిస్తున్నామనీ మరొక్కసారి ఇలాంటి పొరపాటు చెయొద్దని మనవి చేస్తున్నామన్నారు. జనసైనికులు ఈ 21 రోజులూ నిరంతరం ప్రజలని చైతన్యపరచి ఉమ్మడి జనసేన తెలుగుదేశం పార్టీల ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, మనోహర్, శ్రీమన్నారాయణ, ఆకుల శ్రీనివాస్, ఏసుబాబు, శంకర్, పెద్దిరెడ్డి భాస్కర్, దుర్గాప్రసాద్, దారపు సతీష్, వంశీ, అగ్రహారం సతీష్, నగేష్, సాంబశివ, వాశిరెడ్డి సుబ్బారావు, అడబాల రాజేంద్రప్రసాద్, మరియా, హైమావతి, చోడిపల్లి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



## నెల్లూరు కార్పొరేషన్ స్పందనలో జనసేన వినతి

శతఘ్ని న్యూస్: నెల్లూరు, సండే మార్కెట్ లైన్, లీలామహల్ సర్కిల్, గాంధీ బొమ్మ సెంటర్ నందుగల సిమెంట్ రోడ్లు ఏర్పాటుకు ముందు కట్టవలసిన సైడ్ కాలువలు మరియు డ్రైనేజీ వ్యవస్థ గురించి మరిచారంటూ జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ సోమవారం నెల్లూరు మున్సిపల్ కమిషనరేట్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు ముఖాల సంవత్సరాలుగా అభివృద్ధిని ఆమడంత దూరంలో పడేసిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలనగానే ఉన్న ఫలానా హడావుడి చేస్తుంది. జనసేన-తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి మాజీ మంత్రి పొంగూరు నారాయణ గతంలో చేసిన అభివృద్ధి తప్ప ఇప్పటికి ఒక రోడ్డు కూడా వేసింది లేదు అని విమర్శల అనంతరం హడావుడిగా రోడ్లేస్తున్నారు. అవగాహన లోపంతో ఈ మధ్య లీలా మహల్ సెంటర్లో మరియు సండే మార్కెట్ సెంటర్లలో వేసిన రోడ్లు సైడ్ కాలువల నిర్మాణం జరగకుండా కనీసం డ్రైనేజీ హోల్సుకు ఆప్షన్ కూడా వదలకుండా వేసి తమ తెలుగు తక్కువ ప్రదర్శించారు. సండే మార్కెట్ వద్ద రోడ్డుకి ఇరువైపులా కనీసం అరడుగు ప్రవహించే కాలువ కూడా లేదు. దీనివల్ల చిన్నపాటి వానలకే చుట్టు చుట్టుపక్కల ప్రాంతాలన్నీ మునిగిపోయే పరిస్థితి ఉంది. అదేవిధంగా లీలా మహల్ సెంటర్లో అండర్ డ్రైనేజీని వ్యవస్థీకరీకరించకుండా పైన సిమెంటు రోడ్డు వేశారు. ఇక్కడ కూడా రేపు వానల విషయంలో డ్రైనేజీ కాలవల నీరంతా రోడ్లపై ప్రవహించే పరిస్థితి ఉంది. గాంధీ బొమ్మ వద్ద నగర ప్రధాన కూడలి చిన్నపాటి వానకే మరుగు నీరంతా మోకాలు లోతు చేరుతుంది. దీనికి కారణం మొదట గల అయిదారు షాపులు మాత్రమే డ్రైనేజీ సైడ్ కాలవల పై టాప్ ఎత్తే విధంగా ఏర్పాటు చేసుకొని ఉండగా 10మీటర్ల దాటిన తర్వాత ప్రతి ఒక్కరు కూడా సిమెంట్ కాంక్రీట్ తో కాలువలు మూసివేయడం వల్ల అక్కడ పూడిక తీయకపోవడం వల్ల మరుగు నీరు ప్రవహించకుండా అలాగే నిలువ ఉండి దోమలు రోగాలకు కారణం అవుతున్నాయి. వీటన్నిటిని నివారించవలసిందిగా కమిషనర్ ని కోరడం జరిగింది. ఆయా ప్రాంతాల ఇన్స్పెక్టర్ను పిలిచి విచారించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. దశాబ్దాలు గడిచిన ఈ మరుగు నీరు మాత్రం నగరం నడిబొట్టులో ప్రవహించే విధంగా అసహ్యమైన పరిస్థితి ఉంది. దీని మీద చర్యలు తీసుకోపోతే జనసేన పార్టీ తరపున పోరాటం చేసి వ్యవస్థ కాలవలు డ్రైనేజీ వ్యవస్థను నవీకరించే వరకు నిరసనలు ప్రదర్శిస్తామని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేయగల పొంగూరి నారాయణ విజయం ఈ రోజు మన నెల్లూరు పట్టణ వాసులకి ఎంతో అవసరమని గుర్తు చేశారు. అండర్ డ్రైనేజీ, సిమెంట్ రోడ్లు మరియు మినరల్ వాటర్ ప్రజలకందే విధంగా గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు చేసిన సేవలను గుర్తించి అందరూ కూడా ప్రజా ప్రభుత్వ అభ్యర్థి పొంగూరు నారాయణకి ఓటు వేసి గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు. అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కూడా అభివృద్ధికి అవకాశం ఇచ్చే అభ్యర్థులకే ప్రజా మన్ననలు ఉన్న అభ్యర్థులకే మక్కువ చూపే విధంగా ఎంపిక చేసారని తెలిపారు. పవన్ కళ్యాణ్ ఆశయాల అనుగుణంగా నిలబడిన ఈ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ఉందని కూడా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, పట్టణ కార్యదర్శి హేమచంద్ర యాదవ్, షాజహాన్, బన్నీ, వరా, బాలు తదితరులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

మంగళవారం, 05 మార్చి 2024




## గిరిజన నిరుద్యోగుల భవిష్యత్ అమ్మకం ఇదే వైకాపా పరిపాలన తీరు




శతఘ్ని న్యూస్: పాడేరు: జనసేన పార్టీ నాయకులు పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాడేరు నియోజకవర్గంలో జనసేనపార్టీ నాయకులు పలు అంశాలపై తీవ్రంగా స్పందించారు జనసేనపార్టీ పాడేరు ఇన్చార్జ్ డా. గంగులయ్య మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ తీరుపై తీవ్రంగా విమర్శించారు. గత 3 సంవత్సరాల క్రితం ప్రభుత్వ అధికారిక వెబ్సైట్ నుంచి ఎస్టీ జాబితా లో నుంచి వాల్మీకి, గౌడు, బగత వంటి గిరిజన ఉపకులాల జాబితా తొలగించడం ప్రజలు ఆందోళనలు చేపడితే మళ్ళీ చేర్చడం ఇదేమి ప్రభుత్వ వైఖరో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కులాల మధ్య చిచ్చు రాజేసి రాక్షసనందం పొందడం బహుశా వైకాపా ప్రభుత్వ ప్రాథమిక పరిపాలన తీరు కావచ్చేమో ఇటువంటి విషయాలను తెలిసిన కూడా టెక్నికల్ ప్రాబ్లమ్ అంటూ ప్రజల్ని మభ్యపెట్టడం తప్పా శాశ్వత పరిస్కారం దిశగా ఆలోచన చేయలేని అసమర్థ నాయకత్వం గిరిజన ప్రజాప్రతినిధుల సొంతం ఇటువంటి వారిని ఎన్నుకునేందుకు గిరిజన ప్రజలు ఒకేసారి తమ భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని ఆలోసించాలి. గిరిజన నిరుద్యోగుల భవిష్యత్ ని అడ్డంగా అమ్ముకున్న వైకాపా నేతలు జీవో నెం 3 అమ్ముకున్నారని ప్రతి గిరిజన నిరుద్యోగ యువతి, యువకులు భావించాల్సి ఉంటుంది. మళ్ళీ అదే వైకాపా నేతలు ఇంకోసారి అధికార దాహంతో మళ్ళీ మభ్యపెట్టే ప్రయత్నాలు చేయడం గిరిజనులు గొర్రెలు మనల్ని నమ్మే బలి పశువులంటూ తమలో తామే నవ్వుకోకడం వైకాపా నేతలకు కొత్తేమి కాదు రానున్న ఎన్నికల్లో వీరిని గిరిజన ప్రాంత రాజకీయాలలో శాశ్వతంగా బహిష్కరించే పరిస్థితులు రావచ్చన్నారు.అలాగే పొత్తు ధర్మంలో భాగంగా తెదేపా నాయకులతో మంచి సఖ్యత కలిగివున్నప్పటికి ఆ పార్టీ నేతలు పాడేరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులుగా ఉన్న రాజమండ్రి నారాయణ గారు ఇటీవలే జనసేనపార్టీ కోసం ఒక వ్యాఖ్య చేశారు గిరిజన ప్రాంతంలో జనసేనపార్టీ ఎటువంటి వ్యూహాత్మా ధోరణితో ఉందొ ఆయానకేమి తెలుసు గిరిజన పరిస్థితులు వారి రాజకీయాలపై ఒక గిరిజనేతర నేత మాట్లాడటం కచ్చితంగా అతని అవగాహనలేమియే కారణం మేము పొత్తు ధర్మాన్ని కచ్చితంగా పాటిస్తాం అధిష్టానం ఇచ్చే నిర్ణయానికి కట్టుబడి ఉంటాము కానీ మిత్ర పక్షము వాపుని బలుపు గా భావించి పొత్తు ధర్మాన్ని తప్పితే మేము కూడా ఒక అవకాశం తీసుకుంటాం గిరిజన మారుమూల పల్లెల్లో నాయకత్వంపై డోర్ టు డోర్ సర్వే చేస్తే ఎవరి బలాబలాలు ఏమిటో అర్థమవుతుంది కాబట్టి అధిష్టానం నిర్ణయించకముందు జనసేనపార్టీ కోసం ఏదైనా వ్యాఖ్యలు చేస్తే అది కచ్చితంగా జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి నిజాయితీని శంకించినట్టుగా పాడేరు జనసేనపార్టీ నాయకత్వం భావించాల్సి ఉంటుందన్నారు. మాకు గిరిజన ప్రజల సమస్యలపై, హక్కులు, చట్టాలపై గిరిజన రాజకీయాలపై జోక్యం చేసుకుని పబ్బం గడుపుకునే పరాన్న జీవుల రాజకీయాలపై ఒక నిర్దిష్ట్యా మైన స్పష్టత ఉందని ఇవాళ గిరిజన ప్రజలకు పాలించే నాయకత్వంపై ఒక స్పష్టత ఉందని వారు సమర్ధవంతమైన నాయకత్వం కోరుకుంటున్నారని ఎవరి ఆలోచనలతో పాలించి అసమర్థ విధానాలతో ఉన్న హక్కులు, చట్టాలు కోల్పోయే పరిస్థితి లో గిరిజన ప్రజలు లేరన్నారు. మిత్ర పక్షము మిత్ర ధర్మం పాటించాలని హితవుపలికారు. ఈ సమావేశంలో శ్రీ మతి శ్రీ కిట్లంగి పద్మ జిల్లా ఉపాధ్యక్షురాలు, అశోక్ పాడేరు నియోజకవర్గ ఐటి ఇన్చార్జ్, అధికార ప్రతినిధి శ్రీమతి శ్రీ బొంకుల దివ్యలత, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడి భీమన్న, సీసాలి భూపాల్, మసాడి సింహాచలం, పోతురాస గంగ ప్రసాద్, తాంగుల రమేష్, సత్యనారాయణ మజ్జి, బోయిన ప్రసాద్, చరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

